పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

కొడిపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : కొడిపల్లిలోగల జడ్పీహెచ్ఎస్ ఉన్న పాఠశాలలో కొనసాగుతున్న పది పరీక్షాకేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ రోహిణీ ప్రయదర్శినిలు వేర్వేరుగా సందర్శించి పరిశీలించారు. సోమవారం పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి విద్యార్థులకు మౌలిక వసతుల ఏర్పాట్లను ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్ అడిగి తెలుసుకున్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

గుండెపోటుతో ఉపాధికూలి మృతి

కొడిపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : గుండె పోటుతో ఉపాధి కూలీ మృతి చెందిన సంఘటన సోమవారం దేవుపల్లిలో చోటుచేసుకుందని ఎస్సై శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవులపల్లికి చెందిన చాకలి నాగరాజ్ (35) సోమవారం యాథావిధిగా ఉపాధిపనులకు వెళ్లి అక్కడ పనిచేస్తుండగా ఒట్లో బాగోలేదని తెలుపగా తోటి కూలీలు వెంటనే ఆటోలో నాగరాజును పైడిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కొడిపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నాగరాజును పరిశీలించి గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్ట నిమిత్తం నర్సాపూర్ తరలించినట్లు ఎస్సై శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వ ఆర్థిక సాయం అందిస్తుందని ఏపీవో పుణ్యదాస్ తెలిపారు.

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు నేరగా విన్నవించి పరిష్కరించుకోవడానికి దరఖాస్తు దారులు ఎంతో ఆశతో ప్రజావాణికి వస్తారని వారందరికీ న్యాయం చేయడం అధికారులుగా మన కర్తవ్యమన్నారు. ప్రజల నుంచి తీసుకున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించి నివేదిక అందించాలన్నారు. దరఖాస్తు దారులకు ప్రజావాణి కార్యక్రమంపై నమ్మకం పెరిగిందన్నారు. కార్యక్రమంలో డీఆర్ఓ లక్ష్మీకిరణ్, కలెక్టరేట్ ఎఒ అబ్దుల్ రహమాన్, జిల్లాలోని వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగించండి

అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న సిపిఐ నాయకులు

హుస్నాబాద్,ఏప్రిల్10,ప్రభాతవార్త

హుస్నాబాద్ పట్టణంలోని 644,645 సర్వే నంబర్లలో కొత్త చెరువు శిఖం భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని వెంటనే తొలగించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్ సోమవారం రోజున సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.చెరువు శిఖం భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్,రెవేన్యు, నీటి పారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేరని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమంగా నిర్మించే రియల్ ఎస్టేట్ వ్యాపారులు వరుస సెలవులు రావడంతో నిర్మాణ పనులు ముమ్మరంగా సాగిస్తున్నారన్నారు.అనంతరం హుస్నాబాద్ తహశీల్దార్ గియాస్ ఉన్నిసా బేగం,హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్‌లను కలసి అక్రమంగా జరుగుతున్న పనులను స్వయంగా చూపించారు.గతంలో సైతం ఇదే రియల్ వ్యాపారులు ఆ భూమిని ఆక్రమించాలని చూసిన నేపథ్యంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అప్పటి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి అడ్డుకున్న విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎడల వనేష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు సంజీవరెడ్డి,నాయకులు మల్లారెడ్డి,జనగాం రాజ్‌కుమార్,శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కంది ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే

ఇఫ్తార్ విందులో ప్రార్థనలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

కంది, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కంది గ్రామంలో సోమవారం సాయంత్రం ఇఫ్తార్ విందును గ్రామ ఉప సర్పంచ్ ఖాజా ఖురేషి ఏర్పాటు చేశారు. గ్రామంలోని జమియా మసీద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి విందును ఆరగించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలు పవిత్రంగా జరుపుకునే రంజాన్ మాసాన్ని పురష్కరించుకుని ప్రతి నిత్యం నిష్టనియమాలతో రోజాలు ఉంటూ అల్లాను స్మరిస్తూ రోజులు గడపడం శుభపరిణామమన్నారు. గ్రంథాలయ జిల్లా చైర్మన్ నరహరిరెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ క్రిష్ణ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మోహన్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, కొండల్‌రెడ్డి, వీరేశం, మోసిన్ ఖరేసి, బహబూబ్ ఖురుషి, అబ్దుల్లా ఖురేషి, సిహెచ్ మహేందర్, ప్రసాద్,పాల్గొన్నారు.

పల్లెపల్లెకు ఓబీసీ.. ఇంటింటికీ బిజెపి కార్యక్రమం

రామాయంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త ఃి

రామాయంపేట పట్టణంలో సోమవారం నాడు పట్టణ ఓబీసీ ఆధ్వర్యంలో పల్లెపల్లెకు ఓబీసీ, ఇంటింటికీ బిజెపి అనే కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని దుర్గమ్మబస్తీలో ప్రజలను కలుస్తూ బిజెపి నాయకులు పార్టీ విషయాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణ అధ్యక్షులు కటికె కార్తీక్, నాయకులు పోచమ్మల లక్ష్మినారాయణ, మంగలి నారాయణ, మేర గోపీనాథ్, బాసం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మాటాడుతున్న బిజెపి నాయకులు

ఫ్లోరైడ్ రహిత తాగు నీటిని
అందించడానికే మిషన్ భగీరథ

ట్రయల్ రన్‌లో భాగంగా విడుదలైన నీటిని పరిశీలిస్తున్న మంత్రులు హరీష్, దయాకర్‌రావు

మిషన్ భగీరథ దేశంలోనే తెలంగాణకు హైకాన్‌గా నిలుస్తుంది
పంచాయతీరాజ్‌శాఖ మంత్రి : ఎర్రవెల్లి దయాకర్‌రావు

కొండపాక, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :

ఫ్లోరైడ్ రహిత తాగు నీటిని అందించడానికే సిఎం కెసిఆర్ మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టారని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రవెల్లి దయాకర్‌రావు అన్నారు. కుకునూర్‌పల్లి మండల పరిధిలోని మంగోల్‌లో నిర్మించిన వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను మంత్రి హరీష్‌రావుతో కలిసి పరిశీలించారు. అంతకుముందు తిప్పారం శివారులోని పంప్ హౌస్‌లో బటన్ నొక్కి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రూ. 1212 కోట్లతో తాగునీటి వసతి చేపట్టామని 1922 అవాసలకు, 9 నియోజకవర్గాలలోని 16 మున్సిపాలిటీలకు తాగునీరు అందుతుందన్నారు. మిషన్ భగీరథ దేశంలోనే తెలంగాణకు మకుటాయమానంగా నిలుస్తుందని ఈ విషయమై కేంద్రమే పార్లమెంట్‌లో ఖితాబుతో పాటు అవార్డుల మీద అవార్డులు ఇచ్చారని తెలిపారు. వర్షపు నీటిని ఫిల్టర్ చేసి ఇంటింటికి నీళ్ల ఇస్తే ఇతర రాష్ట్రాల్లో ఇచ్చేది బోరు నీళ్లేనని తెలిపారు. మిషన్ భగీరథకు నిధులు ఇస్తామని కేంద్రం మోసం చేసిందన్నారు.

కేంద్ర సర్కార్ తెలంగాణకు అన్యాయం చేస్తుంది

మిషన్ భగీరథ చరిత్రలో సుస్థిరమైన రోజు అని దేశంలోనే ప్రతి రోజు 540 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నీటిని అందించడం జరగుతుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ప్రపంచంలోనే మానవులు నిర్మించిన అతిపెద్ద రిజర్వాయర్ మల్లన్నసాగర్ అన్నారు. భవిష్యత్‌లో పెరిగే హైదారాబాద్ అవసరాలకు అనుగుణంగా తాగునీటి సరఫరాకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏడు జిల్లాలలోని 10 నియోజవర్గాలకు గ్రావిటీ ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్ 50 యేండ్ల అవసరాలకు అనుగుణంగా ఈ పథకాన్ని రూపొందించమన్నారు. జూన్‌లో పూర్తి కావాల్సిన ఈ పథకాన్ని రెండు నెలలు ముందుగానే పూర్తి చేశామన్నారు. మిషన్ భగీరథకు రూ.13 వేల కోట్ల నిధులు ఇవ్వాలని నీతి అయోగ్ చెప్పినా కేంద్ర సర్కారు 13 పైసలు ఇవ్వలేదన్నారు. గుజరాత్, గోవా రాష్ట్రాలకు నిధులు ఇస్తారు కానీ తెలంగాణ ఇవ్వడం లేదన్నారు. తెలంగాణకు కేంద్ర సర్కారు తీరని అన్యాయం చేస్తుందన్నారు. తియ్యటి మాటలు చెబుతారు.. అవార్డులు ఇస్తారు కానీ నమా పైసా ఇవ్వరని మండిపడ్డారు. ఈ స్కీంను గజ్వేల్ నుంచి ప్రధాని ప్రారంభించి అభినందించలేదా అని ప్రశ్నించారు. అకలి చావులకు నిలయమైన ఈ ప్రాంతాన్ని దేశానికే అన్నం పెట్టే రాష్ట్రంగా మార్చామన్నారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, సిఎంఒ ఓఎస్‌డి స్మితా సబ్బర్వాల్, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి ర్యాగల సుగుణ, వైస్ ఎంపిపి దేవి రవీందర్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సాయిబాబా, బాలాజీ, అంజనేయులు, బచ్చలి మహిపాల్, కిరణ్‌కుమార్ చారి, వసంతరుషి, కోల శ్రీనివాస్, చిట్టి మాధురి, నాయకులు దుర్గయ్య, మల్లేశం, కనకయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- కబడ్డీ విజేతలకు 2లక్షల 50వేల బహూకరణ
-బిఆర్ఎస్ నేత గూడెం మధుసూదన్‌రెడ్డి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న గూడెం మధుసూదన్‌రెడ్డి

రామచంద్రాపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని క్రీడాకారులకు చేయుత, క్రీడల అభివృద్ధికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని బిఆర్ఎస్ నేత గూడెం మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదుల నాగులపల్లి గ్రామంలో శంషాబాద్ నర్సింలు జ్ఞాపకార్థం స్థానిక కౌన్సిలర్ శంషాబాద్ రాజు ఏర్పాటు చేసిన కబడ్డీ టొర్నమెంట్ సోమవారంతో ముగిసాయి. టోర్ని ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గూడెం మధుసూదన్‌రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడాకారులైన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులకు చేయుత అందించడంలో ముందుంటున్నారన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలు ఏర్పాటు చేసి ప్రతిభ చాటిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ఉచితంగా శిక్షణ అందిస్తున్నారన్నారు. పటాన్‌చెరువు పట్టణంలోని మైత్రి మైదానాన్ని 7 కోట్ల రూపాయలతో ఆధునీకరించి సంవత్సరం పొడుగునా క్రీడా పోటీలు నిర్వహించుకునేలా సేవలం దించారని గుర్తు చేశారు. టొర్నమెంట్‌లో ప్రతిభ చాటి మొదటి స్థానం ఆక్రమించిన కబడ్డీ జట్టుకు 1లక్ష 5వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు 65 వేల రూపాయలు, తృతీయ స్థానంలో ఉన్న జట్టుకు 30వేల రూపాయలను బహుమతిగా అందచేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, క్రీడాలతో శారీరక దారుడ్యం పెరగడంతో పాటు క్రమ శిక్షణ అలవడుతుందన్నారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపలన వైస్ చైర్మన్ రాములు గౌడ్, రామచంద్రాపురం మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, టోర్ని నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు పత్రాన్ని చూపుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

ఈనెల 12 నుండి శాంతియుత నిరసనలు

జగదేవ్‌పూర్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ఉద్యోగం పొంది ప్రొబెషన్ పిరేడ్ నాలుగు సంవత్సరాలు పూర్తి కాబోతున్నందున తమను ప్రభుత్వం గుర్తించి పేస్కేల్ కల్పించడంతో పాటు రెగ్యులర్ చేయాలని జగదేవ్‌పూర్ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కోరారు. సోమవారం మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో కీలక భూమిక వహిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న పల్లె ప్రగతి తదితర కార్యక్రమాలను విజయవంతం చేస్తూ గ్రామాల్లోని అన్ని అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తయ్యేందుకు పంచాయతీ కార్యదర్శులుగా అహర్నిశలు కృషి చేస్తున్నామని, అలాంటి మాకు ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఈనెల 12 నుండి శాంతియుత నిరసనలు చేపట్టి ఈనెల 28 నుండి నిరవధిక సమ్మె చేపడతామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కార్యర్శులు ఏప్రిల్ 28 నుండి పంచాయతీరాజ్ కమిషనర్‌కు, మంత్రులకు, కలెక్టర్లకు, ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు సమ్మె నోటీసు ఇచ్చి సమ్మెలోకి వెళ్తున్నట్లు ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు వేణు, జనరల్ సెక్రటరీ సత్యం, కార్యదర్శులు మమత, వెంకటేషం, మల్లేశం, నవీన్, కృష్ణారెడ్డి, రవి, నాగరాజు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట మున్సిపాలిటీలో...
కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి

రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త ఃి

ఎట్టకేలకు రామాయంపేట మున్సిపాలిటీలో కోఆప్షన్ సభ్యులను ఎన్నుకునేందుకు గాను సోమవారం నాడు నోటిఫికేషన్‌ను మున్సిపల్ కమీషనర్ ఉమాదేవి విడుదల చేశారు. ఈసందర్భంగా ఆమెఒక పత్రికా ప్రకటనను విడదల చేశారు. 12 వార్డులున్న స్థానిక మున్సిపాలిటీలో మొత్తం నలుగురు కోఆప్షన్ సభ్యులను ఎన్నుకునేందుకు నియమాలతో కూడిన నోటిఫికేషన్‌ను విడుదల చేశామన్నారు. అందులో మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానము లేదా అనుభవము కలిగి ఉన్న ఇద్దరు సభ్యులు మరియు అందులో ఒకరు మహిళా సభ్యులు అయిఉండాలని అన్నారు. మరియు అల్ప సంఖ్యాక వర్గమునకు అనగా ముస్లీం, క్రిస్టియన్, సిక్కులు, బౌద్దులు, పార్శీలలో ఇద్దరు సభ్యులు అందులోను ఒకరు మహిళా సభ్యులు ఉండాలని తెలంగాణ మున్సిపల్ చట్టం ప్రకారం పలు నియమాలతో ఎన్నుకోవాలన్నారు. అయితే మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానము లేదా అనుభవము కలిగియున్న కోఆప్షన్ సభ్యుల ఎంపికలో పాల్గొనుటకు పలు అర్హతలను సూచించారు. అందులో (ఎ) 21 సంవత్సరాలకు తక్కువ కాకుండా వయస్సు ఉండి మున్సిపల్‌కౌన్సిల్ యొక్క ఓటర్ జాబితాలో రిజిస్టర్ ఓటర్ అయిఉండాలన్నారు. (బి) మున్సిపల్ కౌన్సిల్ యొక్క చైర్‌పర్సన్/ వైస్ చైర్‌పర్సన్/కౌన్సిలర్ లేదా సర్పంచ్/ ఉపసర్పంచ్/ వార్డు మెంబర్ ఏదేని కలిగి ఉన్న లేదా ఈ పదవులన్నింటిని కలిపి మొత్తం 5 సంవత్సరాలకు తక్కువ కాకుండా కాలవ్యవధిలతో పదవిని నిర్వహించి ఉండాలన్నారు. (సి) మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ 3 సంత్సరాల కాల వ్యవధితో పని చేసిన అడ్వకేట్ అయి ఉండాలని, లేదా కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం లేదా స్థానిక సంస్థలలో గెజిటెడ్ పోస్టు యందు పనిచేసి రిటైర్ అయిన వారు ఉండాలన్నారు. అల్పసంఖ్యాక వర్గమునకు మాత్రం (ఎ)21 సంవత్సరాలకు తక్కువ కాకుండా వయస్సు ఉండి మున్సిపల్‌కౌన్సిల్ యొక్క ఓటర్ జాబితాలో రిజిస్టర్ ఓటర్ అయిఉండాలన్నారు. (బి)అల్ప సంఖ్యాక వర్గమునకు అనగా ముస్లీం, క్రిస్టియన్, సిక్కులు, బౌద్దులు, పార్శీలై ఉండాలన్నారు. కావున పై అర్హతలను కలిగిఉన్న మరియు ఆసక్తి గల రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని పౌరులు వారి వారి ధరఖాస్తులతో పాటు పై సూచించిన అర్హతలకు సంబంధించిన రుజువు పత్రములను జతపరిచి ఈనెల 12 వ తేదీ ఉదయం పది గంటల నుండి ఈనెల 18వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు రామాయంపేట పురపాలక సంఘం నందు సమర్పించాలని కమీషనర్ ఉమాదేవి తెలిపారు.



చంద్రయ్యకు నియామక పత్రాన్ని అందజేస్తున్న మల్లేష్‌గౌడ్ తదితరులు

ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా చంద్రయ్య

నర్సాపూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

బిజెపి అనుబంధ సంస్థ అయినా ఎస్సీ మోర్చా మెద క్ జిల్లా ఉపాధ్యక్షులుగా నర్సాపూర్ పట్టణానికి చెందిన నీరుడి చంద్రయ్య ను నియ మి స్తూ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు యాదగిరి సోమవారం నర్సాపూర్‌లోని బిజెపి కార్యా లయంలో నియామకపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ బిజెపి ఆసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, ఎస్సీమోర్చా ప్రధాన కార్యదర్శి మహిపాల్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కుమార్, బిజెపి పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, ప్రధా న కార్య దర్శి బాలరాజు, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బబ్బూరి కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసిన ఢిల్లీ వసంత్

జహీరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: ఈ నెల 14వ తారీఖున హైద్రాబాద్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురష్కరిం చుకుని 125 అడుగుల విగ్రహా ఆవిష్కరణ సందర్భంగా జరిగే కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ బృంధానికి కార్యక్రమాలు నిం (మార్చి ఫాస్ట్ తదితర కార్యక్రమాలు) నిర్వహించుకునేలా అవకాశం కల్పించాలని వినతి చేస్తూ సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్ సోమవారం వినతి పత్రం అందచేశారు. సోమవారం హైద్రాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్‌లో విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు శామ్ మనోరతో కలిసి మంత్రికి వినతి పత్రం అందచేసినట్లు ఢిల్లీ వసంత్ పేర్కొ న్నారు. వినతి పత్రానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ సానుకూలంగా స్పందించినట్లు ఢిల్లీ వసంత్ పేర్కొన్నారు.

మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఢిల్లీ వసంత్

దౌల్తాబాద్‌లో బిఆర్ఎస్ భారీ ర్యాలీ

దౌల్తాబాద్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

హత్నూర ఏప్రిల్ 10,ప్రభాతవార్త: హత్నూర మండల దౌల్తాబాద్‌లో సోమవారం నిర్వహించిన బిఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం అయింది. సమావేశానికి మండలంలోని 38గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరు కావడంతో సమావేశ ప్రాంగాణం నిండిపోయింది. చాల గ్రామాల నుండి ఆయనాయకులు జనసమీకరణతో పాటు, డప్పు,బ్యాండు వాయిద్యాలతో హాజరు కవాడంతో నృత్యాలతో హోరెత్తించారు. సమావేశానికి వెళ్ళే రోడ్డు పోడవునా,ప్లెక్సిలతో నిండిపోయాయి. సభప్రారంభానికి ముందు కసాల చౌరస్తా నుండి సభవేదిక వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో బైక్‌ర్యాలీనిర్వహించారు. శాసనసభ్యులు మదన్‌రెడ్డిని వాహనంలో ఊరేంగిపుతూ తీసుకెళ్ళారు. భారీ ర్యాలీలో మండలంలోని వివిద గ్రామాలకు చెందిన బిఆర్ఎస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ప్రజావాణి

తహసీల్దార్ భువనేశ్వర్

ఫిర్యాదులను పరిశీలిస్తున్న తహసీల్దార్ భువనేశ్వర్

ధారూర్ ఏప్రిల్10,ప్రభాతవార్త :

ప్రజల సమస్యలను పరిష్కరించడానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని తహసీల్దార్ పేర్కొన్నారు.ధారూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల నుంచి ఫిర్యాదు అందినట్లు తహసీల్దార్ భువనేశ్వర్ తెలిపారు.

విద్యావలంటీర్‌కు గౌరవ వేతనం అందజేత

విద్యావలంటీర్‌కు వేతనాన్ని అందజేస్తున్న నంగేత సిద్ధేశ్వర

శంషాబాద్ ఏప్రిల్ 10,ప్రభాతవార్త :

శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యావాలంటీర్‌గా పనిచేస్తున్న టీచర్‌కు జూలై నుంచి ఏప్రిల్ వరకు దాదాపుగా 10 నెలల జీతమును తన సొంత నిధులతో ఇవ్వడం జరిగింది.దాదాపు ఏడాదికాలంగా వాలంటీర్‌గా పనిచేస్తున్నప్పటికి ఆమెకు జీతం చెల్లించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నది.పాఠశాలను సందర్శించిన ఎంపిటిసి సంగీత సిద్ధేశ్వరకు ఈ విషయం తెలపడంతో వెంటనే ఆమ సొంత డబ్బుల నుండి పది నెలల జీతాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ..సమాజంలో మంచిగా బతకాలంటే చదువు ప్రతి ఒక్కరికి అవసరమని చదువును మించిన ధనము లేదని,కత్తి పట్టుకుంటే ఎప్పుడైనా కష్టాలపాలు కాక తప్పదు అదే కలం పట్టుకుంటే కలెక్టర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.కావున దయచేసి యువత చదువు పట్ల ఆసక్తి చూపాలని,పేద విద్యార్థులకు సహాయం చేయడం పూర్వజన్మ సుకృతం అని చెప్పారు.విద్యార్థులందరూ చక్కగా చదివి ప్రయోజకులుగా తయారు కావాలని అన్నారు.తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ టీచర్ అనుష,ప్రవంతి దాతలను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీశైలం,వీరాచారి,అంగన్‌వాడీ టీచర్ జ్యోతి గ్రామపెద్దలు అగిరెడ్డి,లక్ష్మయ్య,విక్రమ్,రాఘవేందర్,హనుమంతు,పాల్గొన్నారు.

మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం కృషి

గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు అందజేస్తున్న వైద్యాధికారులు

కుల్కచర్ల ఏప్రిల్ 10,ప్రభాతవార్త :

మాతా శిశు సంరక్షణే ధ్యేయంగా తెలంగాణ ప్రబుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా న్యూట్రిషన్ కిట్ పథకాన్ని ప్రవేష పెట్టిందని మండల వైద్యాధికారిణి డాక్టర్ మాధురి,వాజిహుద్దీన్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ చంద్రప్రకాష్ అన్నారు.సోమవారం కుల్కచర్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చెళ్లాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురుకి,కుస్మసముద్రం గ్రామానికి చెందిన ఒకరికి గర్భిణులకు కిట్‌లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణి స్త్రీలలో వచ్చే రక్తహీనతను అరికట్టడానికి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని మెరుగువర చడానికి ప్రభుత్వం ద్వార అందించే న్యూట్రిషన్ కిట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కిట్‌లో 7రకాల వస్తువులతో కూడిన బ్యాగ్ ఇవ్వడం జరుగుతుందని ప్రొటీన్స్,విటమిన్‌లు,మినరల్స్‌ను పోషక ఆమరం ద్వార అందించి రక్త హీనతను తగ్గించడం హిమోగ్లోబిన్ శాతం పెంచడం ఈ కిట్ లక్ష్యమని ఈ కిట్ మార్కెట్ విలువ 1962 రూపాయలు ఉంటుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా ఉవ్వబడతాయని తెలిపారు.మొదటి కిట్‌ను 14 వారాల నుండి 27 వారాలు ఉన్న వారికి పిహెచ్‌సిలోనే ఇవ్వడం జరుగుతుందని 28 వారాల నుండి 34 వారాల వరకు సిహెచ్‌సి పరిగిలో ఇస్తారని వారు తెలిపారు.మంగళవారం కుల్కచర్ల, బండవెల్కిచర్ల, తిర్మలాపూర్,ముజాహిద్‌పూర్ గ్రామ ఆరోగ్య ఉప కేంద్రాలకు చెందిన 41 మంది గర్భిణి స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు అందజేస్తామని వారు తెలిపారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, యాదమ్మ,ఏఎన్ఎమ్ సుజాత,పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు

కుల్కచర్ల ఏప్రిల్ 10,ప్రభాతవార్త :

ప్రజలు ముఖ్యంగా యువత దాదాసాహెబ్ అంబుద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సబ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకునిదళిత మోర్చా వికారాబాద్ జిల్లా ప్రదాన కార్యదర్శి సంఘెం శ్రీనివాస్ ఆద్వర్యంలో కుల్కచర్ల గ్రామ పంచాయతి పారిశుద్ద కార్మికులను ఆయన ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ తన చిన్నతనంలో అస్పృశ్యత కారణంగా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని అంటరానితం నివారణకు ఎంతో కృషి చేశారని హిందూ సమాజంపై ఆయనకు ఎనలేని అభిమానం ఉండేదని ఆయన గుర్తు చేశారు.ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని న్యాయవాదిగా ఆర్థిక రాజకీయ వేత్తగా సామాజిక సంస్కర్తగా దళితుల పట్ల సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ వారి హక్కులు సాదించుకునేలా చైతన్యపరిచాడని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజేపి మండల పార్టి అద్యక్షుడు గాదెమహిపాల్ ముదిరాజ్,ప్రదాన కార్యదర్శి హన్మంతు,మాజి ఎంపిటిసి వార్వాల అంజిలయ్య,ఒబిసి మోర్చా మండల అద్యక్షుడు గుడల వెంకటేష్,మండల కార్యదర్శి పంతుల శివ,వార్డు సబ్యుడు కాటన్‌పల్లి మహిపాల్,చాపలగూడెం బూత్ అద్యక్షుడు కుమ్మరి గోపాల్,చంద్రమౌళి,సోషల్ మీడియా బైరం నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

దళితులపై దాడి చేసిన బిఆర్ఎస్ నాయకులపై పిడి యాక్టు నమోదు చేయాలి

- గారె వెంకటేశం మాదిగ డిమాండ్

పూడూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :

కబ్జాలకు పాల్పడుతూ దళితులపై దాడి చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులపై ఎస్సి. ఎస్టి కేసుతోపాటు పిడి యాక్టు నమోదుచేసి అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర మాదిగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అద్యక్షుడు గారె వెంకటేశం మాదిగ డిమాండ్ చేశారు.సోమవారం పూడూరు మండలం పరిధిలోని గొంగుపల్లి గ్రామ సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో మాదిగ పరిరక్షణ సమితి నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని చెన్‌గోముల్ గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 346,346బై 1,లో (4.00) ఎకరాల విస్తీర్ణపు భూమిని అదే గ్రామానికి చెందిన నవీన్‌కుమార్ అనే దళిత యువకుడు గడీల శ్రీనివాస్‌వద్ద కొనుగోలు చేసి ఇటీవల భూమిని చదును చేసేందకు వెళ్లారని వివరించారు.ఈ విషయాన్ని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎండి అజీమొద్దీన్ అనుచరులు అక్కడికి చేరుకొని ఈ భూమి మాది.ఇక్కడ మీరెందుకు చదును చేస్తున్నారని నవీన్‌కుమార్‌ను ప్రశ్నించి,కులం పేరుతో దూషిస్తూ,రాడ్లతో దాడిచేసి ట్రాక్టర్ ఎక్కించేందుకు యత్నించగా పారిపోవడం వల్ల ప్రాణాలు కాపాడుకోవడం జరిగిందని తెలిపారు.అయితే అక్కడేఉన్న నవీన్ మోటారుసైకిల్‌పై పెట్రోలు పోసితగులబెట్టారని వివరించారు.భూమి పాస్‌బుక్కుతోపాటు ఒర్జినల్ పత్రాలు పట్టాదారువద్ద ఉండగా,సాదా పత్రాలను సృష్టించి భూకబ్జాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.కేవలం అధికార పార్టీ అండతో చెన్‌గోముల్ గ్రామంలో దళితులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.నవీన్‌కుమార్‌కు ప్రాణరక్షణ కావాలని,లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ విషయంపై పరిగి డిఎస్‌పికి ఫిర్యాదు చేయగా,సానుకూలత వ్యక్తం చేసినట్లు వివరించారు.అనంతరం బాదితుడు నవీన్‌కుమార్ మాట్లాడుతూ తనపై దౌర్జన్యం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులతో ప్రాణహాని ఉందని,తనకు రక్షణ కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి అధికార ప్రతినిధి ఇంజం సాంబయ్య,సోషల్ మీడియా ఇంచార్జీ నర్సింగ్‌రావు,నాయకులు నర్సింహ్మ,గ్రామస్తులు మల్లేష్,రమేష్,రాజు పాల్గొన్నారు.

పూడూరు మండలం గొంగుపల్లి ఫాం హౌస్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మాదిగ పరిరక్షణ సమితీ వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేశం మాదిగ,తదితరులు

సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో షాద్‌నగర్ విద్యార్థుల ప్రతిభ

గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న సీఐ నవీన్‌కుమార్

- గెలుపొందిన విద్యార్థులను అభినందించిన సీఐ నవీన్‌కుమార్

షాద్‌నగర్, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త) :

సౌత ఇండియా కరాటే ఛాంపియన్ షిప్‌లో షాద్‌నగర్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి గోల్డ్, సిల్వర్ మెడల్స్ గెలుపొందారు. ఆదివారం మేడ్చల్ జిల్లా కేంద్రంలోని నిర్మల్ కన్వెన్షన్ హాల్లో జరిగిన సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో షాద్‌నగర్ విద్యార్థులు అదరగొట్టారు. ముఖ్యంగా అండర్ 8 విభాగంలో పి.అక్షిత ప్రథమ స్థానంలో నిలబడి గోల్డ్ మెడల్ సాధించింది.. రెండో స్థానంలో హరిప్రియ సిల్వర్ మెడల్, మూడో స్థానంలో సాయిదీప్తి బ్రౌన్ మెడల్స్ సాధించారు. అదేవిధంగా అండర్ 8 బాలుర విభాగంలో పార్థు మొదటి స్థానంలో నిలబడి గోల్డ్ మెడల్స్ సాధించారు. అండర్ 12విభాగంలో పి.మౌనిక రెండవ స్థానంలో సిల్వర్ మెడల్ సాధించింది. దీంతో మెడల్స్ సాధించిన విద్యార్థులను సోమవారం ఉదయం షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ నవీన్‌కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ చెన్నయ్యను సీఐ శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం సీఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువులతో పాటు క్రీడారంగంలో రాణిస్తుండటం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఇదేవిధంగా మున్ముందు మరిన్ని మెడల్స్ సాధించాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా కరాటే మాస్టర్ చెన్నయ్య మాట్లాడుతూ... తమ విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని అన్నారు. విద్యార్థులకు అభినందనలు తెలిపిన సీఐ నవీన్‌కుమార్‌కు, పోలీస్‌స్టేషన్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బిజెపి ప్రభుత్వ హయాంలోనే ఓబీసీలకు గుర్తింపు

- మండల బిజెపి అధ్యక్షుడు ప్రవీణ్‌రావు

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

మునుపెన్నడూ లేని విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓబీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పలు సంక్షేమ పథకాలు అందిస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు అన్నారు. బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా పిలుపు మేరకు పల్లెకు పల్లెకు ఓబీసీ ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో సోమవారం పర్యటించారు. ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు కొలిచేలిమె సత్యనారాయణ ఆధ్వర్యంలో గత 9 సంవత్సరాలుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల బీజేపీ అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు పాల్గొని కేంద్రంలోని బీజేపీ చేపట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. గత ప్రభుత్వాల కంటే కేంద్ర ప్రభుత్వంలో ఓబీసీలకు చెందిన 27 మందికి మంత్రి పదవులు ఇచ్చినట్లు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాలకు ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య భద్రత కల్పించారని అన్నారు. ఉన్నత విద్య చదువుకునే బడుగు బలహీన వర్గాలకు 27 శాతం రిజర్వేషన్ కల్పించినట్లు తెలిపారు. బాలింతలకు, పసిపిల్లలకు అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా పౌష్టికాహారం అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాచకట్ల శ్రీశైలం, ఉపాధ్యక్షుడు వేమారెడ్డి, నాయకులు పూస వెంకటేశ్, రాజా రామోజీ, బాలు యాదవ్, పెద్దోళ్ల సాయిలు, వెంకటేశ్, రాజశేఖర్, జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

అవుశాపూర్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్ రావు తదితరులు.

నందిగామలో గులాభీ గుభాళింపు

-బీఆర్ఎస్‌లో చేరిన బిజెపి,కాంగ్రెస్ నాయకులు

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్,బిజెపి నాయకుల దృశ్యం

నందిగామ ఏప్రిల్10,ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నందిగామలో బలమైన శక్తిగా ఉన్న కాంగ్రెస్ కంచుకోటకు బీటలు వారాయి.బీఆర్ఎస్ పార్టీ అధినేత సిఎం కెసిఆర్ ప్రవేశపెడుతున్న అభివృద్ధి - సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్,బిజెపి పార్టీలకు చెందిన సుమారు 70 మందికి పైగా నాయకులు రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ సమక్షంలో పార్టీలో చెరారు.జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సాగిన ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్,బిజెపి పార్టీల సీనియర్ నేతలు గులాభీ కండవాలు వేసుకొని గులాభీ గూటికి చేరారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో నందిగామ మాజీ ఉప సర్పంచ్ చింపోటి కృష్ణా గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నేతలు ఉమ్మెంతాల స్వామి,గడ్డమీది యాదయ్య,టైలర్ కృష్ణ,ఉమ్మెంతాల ప్రవీణ్,ఉమ్మెంతాల రమేష్,బిజెపి పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు గడ్డమీది శ్రీనివాస్,తాళ్లగూడకు చెందిన ఉప సర్పంచ్ జంగయ్యతో పాటు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.బీఆర్ఎస్‌లో ఆయా పార్టీల నుండి భారీ ఎత్తున తరలిరావడంతో మండలంలో బీఆర్ఎస్ బలమైన శక్తిగా మారిందనడంలో అతిశయోక్తి లేదు

గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

తలకొండపల్లి ఏప్రిల్10,ప్రభాతవార్త :

క్రీడాలలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని పాతకోట తండ్రాలో ప్రీమియర్ లీగ్ నిర్వహించారు. సోమవారం గెలుపొందిన జట్టుకు బహుమతి ప్రధానోత్సవానికి సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి హాజరై మొదటి బహుమతిగా రూ.15 వేలు,రెండవ బహుమతిగా 10వేల రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా యువత క్రీడారంగంలో రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేలు సోమలింగం నాయక్,వార్డు మెంబర్ శీను నాయక్,గోపి,యువజన సంఘం అధ్యక్షుడు శ్రీను,పాండు రూప్ సింగ్,తిరుపతి వెంకటేష్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

-నూతన అధ్యక్షురాలు దేవి కిషన్ నాయక్

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులతో నూతన అధ్యక్షురాలు దేవి కిషన్‌నాయక్

కుల్కచర్ల ఏప్రిల్ 10,ప్రభాతవార్త :

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కెజిబివి ప్రత్యేక అదికారిణి దేవి కిషన్‌నాయక్ అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపిడిఒ సమావేశ మందిరంలో కుల్కచర్ల,చౌడాపూర్ మండలాల సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగ జేఏసి అద్యక్షురాలిగా కేజిబివిప్రత్యేక అధికారిని దేవి కిషన్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ద్రాన కార్యదర్శిగా పి.లక్ష్మయ్య,సమన్వయ కార్యకర్తగా ఎమ్.కృష్ణయ్య,ప్రచార కార్యదర్శిగా చెన్న కేశవులు,ఉపాధ్యక్షురాలిగా సువర్ణ,ముఖ్య సలహాదారుడుగా జి.రాములును ఏకగ్రవగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఊరడి మహిపాల్,గాంగ్యనాయక్,రమేష్ పాల్గొన్నారు.

కందనెల్లితండా పంచాయతీ కార్యదర్శిని తొలగించాలి

-ఏఐటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆనంద్ నాయక్



ఎంపిడిఓకు ఫిర్యాదు చేస్తున్న ఆనంద్‌నాయక్

పెద్దేముల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

విధులు సక్రమంగా నిర్వహించని కందనెల్లితాండా పంచాయతీ కార్యదర్శిని తొలగించాలని ఏఐటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆనంద్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌నాయక్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా వాటర్ ట్యాంక్ శుభ్రము చేయడంలేదని, దీంతో గ్రామస్థులు వివిధ రోగాల బారిన పడుతున్నారని అన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉన్న పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజలకు అవసరం ఉన్న పనిని చేయకుండా తనకు నచ్చిన పనులను చేస్తున్నారని అన్నారు. కమ్యూనిటి హల్ ఎదురుగా ఉన్న బోరింగ్ చెడిపోయి రెండు నెలలైన రిపేరు చేయడంలేదని అన్నారు. గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులు ప్రజలకు తెలియకుండా ఇస్టానుసారంగా వ్యవహరిస్తోందని,అందుకు గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకొని ఇక్కడ నుంచి తొలగించాలని అన్నారు. ఈ మేరకు యంపిడిఓ లక్ష్మప్పకు సోమవారం ఫిర్యాదు చేశారు.

స్వచ్ఛ గ్రామాల ఏర్పాటుకు శిక్షణ

మేడ్చల్, ఏప్రిల్ 10. ప్రభాతవార్త ఃి

మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం స్వచ్ఛ గ్రామాల ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా శిభిరం నిర్వహించారు. స్వచ్ఛ గ్రామ పంచాయతీ మిషన్ ఫేజ్ 2 లో గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేదం, తడి చెత్త, పొడి చెత్త, మురుగు నీరు, భూగర్భజలాల నిర్వహణ వంటి పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయసందరెడ్డి, ఇంచార్జ్ ఎంపీవో ఉమాదేవి, మండల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఏపిఎం తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

విక్సించిన బ్రహ్మకమలం పుష్పం

పూజలు చేస్తున్న స్థానికులు.

షాద్‌నగర్, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త) :

ఉత్తరాఖండ్ వంటి శీతల ప్రాంతాల్లో, హిమాలయాల్లో మాత్రమే వికసించే అరుదైన బ్రహ్మకమలం పుష్పం షాద్‌నగర్ పట్టణంలో వికసించింది. షాద్‌నగర్ పట్టణంలోని భగీరథ కాలనీకి చెందిన మానపాటి ప్రదీప్ కుమార్ ఇంట్లో ఆదివారం రాత్రి 11.45 గంటల సమయంలో ఈ బ్రహ్మకమలం పుష్పాలు వికసించాయి. బ్రహ్మకమలం వికసించిన ప్రాంతమంతా సువాసన వెదజల్లింది. నాలుగు సంవత్సరాల క్రితం నాటిన బ్రహ్మకలం మొక్క ఇప్పటికీ మూడు సార్లు వికసించిందని యాజమాని మానపాటి ప్రదీప్‌కుమార్ తెలిపారు. పరమ పవిత్రమైన పుష్పాలు వికసించడంతో ఇంటి యాజమానితో పాటు కాలనీ వాసులు సహితం ఆ ప్రత్యేక పూజలు చేశారు. హిందూ పురాణాల ప్రకారం వికసించిన బ్రహ్మకమలం పై బ్రహ్మదేవుడు ఆసీనుడై ఉంటారని వేదపండితులు చెబుతారు. అలాంటి బ్రహ్మకమలం మాములుగా అయితే హిమాలయాల్లో విరివిగా ఉంటాయని, మన ప్రాంతాల్లో చాలా అరుదుగా ఉంటాయని పలువురు పేర్కొంటున్నారు. హైందవ పురాణాల్లో ఈ పుష్పానికి చాలా విశిష్టతలు ఉంటాయని, పరమశివుడిన్ని బ్రహ్మకమలం పుష్పాలతో పూజిస్తే అనుకున్న కోరికలు తీరుతాయని పలువురు భక్తులు తెలుపుతున్నారు. సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే వికసించే ఈ అరుదైన పుష్పాలు కొన్ని గంటలు మాత్రమే వికసించి ఉంటాయి. దీంతో వికసించిన బ్రహ్మకమలం పుష్పాలను చూడటానికి చాలా మంది కాలనీ వాసులు యాజమాని ప్రదీప్ ఇంటికి తరలి వెళుతున్నారు.

మంబాపూర్‌లోని దేవాలయ భూముల కౌలు వేలం

పెద్దేముల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ పరిధిలోని మారుతి దేవాలయం, గోపాలకృష్ణ దేవాలయ భూములను కౌలు వేసుకునుటకు ఈ నెల 12న బుదవారం ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్లు ఈఒ ప్రవీన్‌కుమార్ తెలిపారు. ఆసక్తి గలవారు రూ.3 వేలు డిపొజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

నూతన కమిటీపై అభ్యంతరం

ఆలయంలో సమావేశమై వ్యతిరేక తీర్మానపత్రాన్ని ప్రదర్శిస్తున్న కులపెద్దలు

ఆమనగల్లు, ఏప్రిల్10, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని శ్రీ చెన్నకేశవ దేవస్థాన కమిటీకి ఆదివారం ఎన్నుకున్న నూతన కమిటీపై కులసంఘం పెద్దలు తలారి రామలింగయ్య, లండం నర్సింహ్మాలు అభ్యంతరం వ్యక్తం చేశారు. కుల పెద్దలు, సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు సమాచారం లేకుండా నూతన కమిటీని ఎన్నుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. సోమవారం రామలింగయ్య, లండం నర్సింహ్మాల ఆధ్వర్యంలో సోమవారం శ్రీ చెన్నకేశవస్వామి ఆలయం వద్ద పలువురు కులస్థులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు నూతన కమిటీ ఎన్నికపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ తీర్మానం చేశారు.

రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంది

కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసిన షాబాద్ పోలీసులు

షాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :

రాష్ట్రంలో ఆరాచక పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ షాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌లో నిర్భందించారు. ఎందుకు అరెస్టు చేశారో చెప్పకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకోవడంపై ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండి తమకు ఎలాంటి ఆందోళనలు, ముట్టడిలు, నిరసనల కార్యక్రమాల కోసం పిలుపు లేకున్నా పోలీసులు అరెస్టు చేసి నిర్భందించడం ఎంతవరకు సబబు అన్నారు. రాష్ట్రంలో రజాకారుల పాలన కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు శాంతిభద్రతలు కల్పించాల్సిన పోలీసులే, విఘాతం కల్పిస్తూ ప్రభుత్వానికి వంత పాడుతూ, సామాన్యులను ఇబ్బందుల గురిచేస్తున్నారన్నారు. అనుమానంతో భయంతో, లేనిది ఊహించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డట్టేనన్నారు. ఇప్పటికైనా పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వేధించడం మానుకుని ప్రజాస్వామ్యబద్ధంగా మసులుకోవాలన్నారు. చట్టాన్ని గౌరవిస్తున్నందున తాము శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్నామని లేకుంటే మరో విధంగా జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, గుండాల ఆశోక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లేష్, పార్టీ నాయకులు గౌరీశ్వర్, మల్లేష్‌ముదిరాజ్, మహ్మద్ ఖూదూస్, బేగరి శేఖర్, చాగంటి శ్రీనివాస్, ఆంజనేయులు, సాయిరెడ్డి, బాల్‌రాజ్ తదితరులు ఉన్నారు.

రావులపల్లిలో భూలక్ష్మమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కొడంగల్,ఏప్రిల్ 10ప్రభాతవార్త

కొడంగల్ మండల పరిధిలోని రావులపల్లి గ్రామ

సర్పంచ్ భాగ్యబిక్షపతి, ఉపసర్పంచ్ కనకయ్యను సన్మానిస్తున్న మంత్రి

మంత్రులను కలిసిన సర్పంచ్, పాలకవర్గసభ్యులు

మర్కుక్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త): మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం ఎర్రవల్లికి జాతీయస్థాయి అవార్డు రావడంతో సర్పంచ్ భాగ్యబిక్షపతి, పంచాయతీ పాలకవర్గసభ్యులు సోమవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులు జాతీయ అవార్డు సాధనకు కృషి చేసిన వారిని అభినందించారు. అనంతరం సర్పంచ్ భాగ్యబిక్షపతి, పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ గ్రామానికి జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అలాగే ఎర్రవల్లి గ్రామాభివృద్ధికి మంత్రులు మరిన్ని నిధులుకేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కనకయ్య, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి వికాస్‌రెడ్డి, వార్డు సభ్యులు శేఖర్, నవీన్‌రెడ్డి, యాదగిరి, మల్లేశం, పర్శరాం, నవీన్ తదితరులు ఉన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే బిజెపి ధ్యేయం

మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అరుణ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

సహ పంక్తి భోజనం చేస్తున్న అరుణ తదితరులు

అన్ని వర్గాల సంక్షేమమే బిజెపి ధ్యేయమని ఆ పార్టీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అరుణ అన్నారు. సామాజిక న్యాయ వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని 21వ వార్డులో ఆమె పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. దళితుల ఇంట్లో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రీయాశీల పాత్ర పోషించింది దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలేనన్నారు. తెలంగాణలో తొలి ముఖ్యమంత్రి దళితుడేనని చెప్పిన కెసిఆర్ అధికారంలోకి రాగానే మాట మార్చి తానే సిఎం కుర్చీలో కూర్చున్నారని తెలిపారు. దళితుల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన సిఎం కెసిఆర్ దళితులనే చిన్న చూపు చూస్తున్నారని మండిపడ్డారు. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలన్నారు. అదివాసి మహిళలకు రాష్ట్రపతి పదవి ఇచ్చిన ఘనత బిజెపిదేనని తెలిపారు. కార్యక్రమంలో గ్యాదరి రజిత, రవళి, లక్ష్మీ, బండి సుగుణ, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రంజాన్ తోఫాలు అందించాలి

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు



మాట్లాడుతున్న అత్తు

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : పేద ముస్లింలకు ప్రభుత్వం రంజాన్ తోఫాలు అందించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) డిమాండ్‌చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫాలకు తంజీమ్ టోకెన్లు అందించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వార్డులలో కౌన్సిలర్లకు ముస్లిం ప్రజలు ఎందరో తెలుస్తుందన్నారు. తంజీమ్ వెంటనే టోకెన్ల పంపిణీ నిలిపివేసి వార్డులలోని కౌన్సిలర్ల చేత రంజాన్ తోఫాను అర్హులైన వారికి అందజేయలన్నారు. రంజాన్ సందర్భంగా స్మశాన వాటికలను శుభ్రం చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి సిద్దిపేటలోని ముస్లిం స్మశాన వాటికలను వెంటనే శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఫయాజ్, గయాజుద్దీన్, శంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

12న ఇఫ్తార్ విందు

మాట్లాడుతున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని ముస్లింలకు ఈనెల 12న తెలంగాణ రాష్ట్ర ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనున్నట్లు మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్ తెలిపారు. సోమవారం ముస్లింలతో కలిసి వంటేరు ప్రతాప్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగదేవ్‌పూర్‌లోని జామియా మసీదులో రంజాన్ సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముస్లింలు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి తరలింపును ఆపాలి

మర్కుక్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాతూరు గ్రామ శివారులో గల బ్రాహ్మణ చెరువు నుండి అక్రమంగా మట్టి తరలింపును నిలిపివేసి వారిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ అరుణనర్సింలు గ్రామస్తులతో కలిసి సోమవారం తహసీల్దార్ భాగ్యరేఖకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ శివారులోని చెరువు కుంటల నుండి అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా పాములపర్తి గ్రామానికి చెందిన మహేష్, నాగేందర్, సింగాయిపల్లి మహిపాల్‌రెడ్డిలు పలువురితో కలిసి బ్రాహ్మణ చెరువు, బొమ్మల కుంటల నుండి ఇష్టానుసారంగా టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా సిఎం కెసిఆర్ కృషి

ములుగు, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త): ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పునరావాస కాలనీ మామిడ్యాలలో ఏఎంసి ఉపాధ్యక్షుడు కోడూరి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.64 లక్షల వ్యయంతో నూతన ఆసుపత్రి భవనం, ప్రహరీ నిర్మాణం కోసం ఏఎంసి చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు బిఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అర్జున్‌గౌడ్, అంజన్‌గౌడ్‌తో కలిసి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వాసితుల సంక్షేమార్థం దేశంలో ఎక్కడా

వంటిమామిడి ఎఎంసి చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి

ఆర్‌అండ్‌ఆర్ కాలనీ మామిడ్యాలలో పిహెచ్‌సి భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న జహంగీర్, అంజిరెడ్డి

లేనివిధంగా పునరావాస కాలనీల్లో వసతులను ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సైదయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ గంట సత్తయ్య, సీనియర్ నాయకులు కమ్మరి సత్తయ్య చారి, కోడూరి శ్రీధర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, అనిల్ చారి, ఐలేష్‌యాదవ్, ఆరె సత్తయ్య, జగదీశ్వర్, యాదగిరి,అనంతచారి, పురుగుల రాములు, గంట గణేష్, కరాటే కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

పేదలకు 'కంటివెలుగు' ఒక వరం

నంగునూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : కంటి వెలుగు కార్యక్రమం పేదలకు ఒక వరమని ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపిపి జాపశ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అప్పలయచెరువు గ్రామంలో ఏర్పాటుచేసిన కంటివెలుగు శిబిరాన్ని పిఎసిఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకవాలనా ్నరు. మంత్రి హరీష్‌రావు వైద్య రంగానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గట్టు మల్లవ్వ,ఉప సర్పంచ్, నాయకులు గట్టు శ్రీనివాస్, వివోఏ అనురాధ, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

పెద్దశంకరంపేట, ఏప్రిల్10 ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్షా కేంద్రాలైన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కేంద్రాలను జిల్లా విద్యాధికారి రాధాకిషన్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పరీక్షా కేంద్రం బయట విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగానే జరుగుతున్నాయని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిండెంటెంట్‌లు సుజాత, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఎస్‌బిఎం గ్రామీణ శిక్షణ నిర్వహణ

శిక్షణ కార్యక్రమం దృశ్యం

కొల్చారం, ఏప్రిల్10 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఎస్‌బీఎం గ్రామీణ ఫేజ్-2 శిక్షణను ఏపీవో మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్‌రెడ్డి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, ఎంపీవో కృష్ణవేణి, ఏపీఎం సుశీల్వ, సీసీ వెంకటేశం, ఏఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్, ఐకేపీ, ఐసీడీఎస్, సిబ్బంది, టీవోటీలు మహిపాల్‌రెడ్డి, ప్రకాష్, ఎండి. ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

రామకోటి రామరాజుకు భద్రాచలం దేవస్థానం నుంచి పిలుపు

గజ్వేల్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త): భద్రాచలం దేవస్థానం ఏఈఓ నుండి పిలుపు వచ్చినట్లు రామకోటి భక్తసమాజం అధ్యక్షుడు రామకోటి రామరాజు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించి భద్రాచలం దేవస్థానానికి తలంబ్రాలను అందివ్వడం వల్ల భద్రాచలం ఏఓ అభినందించి పిలువడం జరిగిందన్నారు. సీతారాముల కళ్యాణం అనంతరం తలంబ్రాలను రామకోటి సంస్థకు ఇవ్వనున్నట్లు భద్రాచలం దేవస్థాన ఏఈఓ శ్రావణ్‌కుమార్ తెలిపారని రామరాజు పేర్కొన్నారు. తలంబ్రాలు తీసుకురావడానికి సోమవారం భద్రాచలం వెళ్తున్నట్లు తెలిపారు. తలంబ్రాలను తీసుకువచ్చి కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న వేలాది మంది భక్తులకు అందిస్తానని తెలిపారు.

పోచమ్మ దేవాలయ పునర్ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

విరాళం అందిస్తున్న మాల సంఘం నాయకులు

కోహెడ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : మండల పరిధిలోని కూరెళ్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న పోచమ్మ దేవాలయం పునర్ నిర్మాణం, త్వరలో నిర్వహించబోయే అమ్మవార విగ్రహ ప్రతిష్ట, శ్రీలక్ష్మీ భూలక్ష్మీ బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవానికి గ్రామ మాల సంఘం సోమవారం రూ. లక్ష పదహారు వేలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీలక్ష్మీ భూలక్ష్మీ బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి గ్రామ మాల సంఘం లక్ష 16 విరాళంగా అందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి విఘ్నాలు, అటంకాలు కలగకుండా ప్రతి పనిలో జయం కలగాలని గ్రామం సుభిక్షగా ఉండాలని త్వరలో బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మార్గం తిరుపతి, గాజుల రవీందర్, ఈగ మల్లయ్య, ఇట్టవేని రేణుక కొమురయ్య, చిట్యాల లక్ష్మీశంకర్, బండారి నరేష్, మాల సంఘం ప్రతినిధులు పంగ అంజయ్య, పంగ మల్లికార్జున్,రాకం రాజయ్య, గద్దల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి ర్యాలీని విజయవంతం చేయాలి

గజ్వేల్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త): ఈనెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజ్ఞాపూర్‌లో భారీ ర్యాలీ నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు అంబేద్కర్ సంఘం నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ప్రజ్ఞాపూర్‌లోని 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మికనకయ్య ఏర్పాటుచేసిన లక్ష్మి ఫౌండేషన్ తరపున రూ.5వేలు తనవంతు విరాళం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను జరుపుకోవడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ గొప్ప మహనీయుడని, ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడలో నడవాలని సూచించారు. ప్రజ్ఞాపూర్‌లో నిర్వహించే ర్యాలీని వార్డు ప్రజలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

జాతర పత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గోనె మైసమ్మ జాతర పత్రిక ఆవిష్కరణ

వెల్దుర్తి ఏప్రిల్ 10 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని దేవతల చెరువు వద్ద వెలసిన మహిషాసుర మర్దినిగా పేరుగాంచిన గోనె మైసమ్మ జాతర ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించడానికి ఉత్సవ కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ సందర్భంగా సోమవారం గోనె మైసమ్మ ఆలయం వద్ద జాతర ఉత్సవాల పత్రికను ఆవిష్కరించారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతరను అత్యంత వైభవోపేతంగా వారం రోజుల పాటు గ్రామంలో జరపడం జరుగుతుంది. జాతరకు పరిసర ప్రాంత ప్రజలే కాకుండా హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి తరలి వస్తారు. ఈ కార్యక్రమంలో బీర్ఎస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ ఆముద ఆంజనేయులు, కృష్ణాగౌడ్, నర్సింలు, వెంకటేశం, శేఖాగౌడ్, చైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ అశోక్‌గౌడ్, నాయకులు శ్రావణ్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

వెల్దుర్తి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: లోక కళ్యాణార్థం ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకున్నట్లయితే ఎంతో మంచి జరుగుతుందని అర్చకులు దత్తు పంతులు అన్నారు. సోమవారం వెల్దుర్తిలోని కోమటిపల్లిలో వెలసిన శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వైశ్యుల ఆధ్వర్యంలో 51వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే పుణ్యాహవచనం, రుత్వికవరణం, పంచామృతాలతో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. అభిజిత్ లగ్న ముహూర్తాన శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వరులకు కళ్యాణ తంతు నిర్వహించారు. కోమటిపల్లిలోని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్య వైశ్య సంఘం మండల మాజీ అధ్యక్షులు కొమిరిశెట్టి రమేష్‌గుప్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఒడి బియ్యాలు సమర్పించి, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తులతో కిటకిటలాడింది.

సిఎం కెసిఆర్‌తోనే గజ్వేల్ అభివృద్ధి : కౌన్సిలర్

సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్

గజ్వేల్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త): సిఎం కెసిఆర్ సారథ్యంలోనే గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని 12వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం 12వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందిందన్నారు. సిసి రోడ్లను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అండర్ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, త్వరలో ప్రతి వీధిలో సిసి రోడ్లను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు జమీల్, ముఖ్య సలహాదారు నాగేందర్, ఎర్ర మల్లేశం, హన్మంతు, కొల్చూరు స్వామి, గులాం, పాషా, నాగరాజు, మల్లేశం, చందు, భిక్షపతి, సంతోష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

తొగుట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : మండల పరిధిలోని పెద్దమాసాన్‌పల్లికి చెందిన వెల్దండి లక్ష్మీ మృతి బాధాకరమని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. సోమవారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. కారయ క్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, సర్పంచ్,ఎంపిటిసిలు మెట్టు వరలక్ష్మీ స్వామి, మాష్టి సుమలత కనకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు బోయిని శ్రీనివాస్, నాయకులు పన్యాల ఎల్లారెడ్డి, కొల కనకయ్య, తాళ్ల నర్సింలు, కనకయ్య తదితరులు ఉన్నారు.

ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం

నర్సాపూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: ప్రమాదవశాత్తున షార్ట్‌సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైంది. ఈ సంఘటనలో లక్షా యాభై వేల నగదు, మూడు క్వింటాళ్ల బియ్యం, పాసు పుస్తకాలు దగ్ధమైంది. ఈ సంఘటన ఆదివారం రాత్రి నర్సాపూర్ మండలంలోని ఎల్లారెడ్డిగుడా తండాలో చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం....నర్సాపూర్ మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడా తండాకు చెందిన నిషావత్ నిత్యకు చెందిన పూరి గుడిసె ఆదివారం రాత్రి షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధం అయింది. అయితే అందులో ఉన్న లక్షా 50 వేల నగదు, 3 క్వింటాళ్ల బియ్యం, పాస్ పుస్తకాలు, నిత్యావసర వస్తువులు, దుస్తులు తదితర వస్తువులు మంటల్లో తగలబడి పోయి బూడిదయ్యాయి, ఇది గమనించిన బాధితులు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి మంటలను ఆర్పివేయాలని ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో పూరి గుడిసె మొత్తం దగ్ధం కాగా నిత్య కుటుంబం రోడ్డున పడింది. పూరి గుడిసె కాలిపోయి సర్వం కోల్పోయిన నిత్య కుటంబాన్ని ఆదుకోవాలని ఆ గ్రామ సర్పంచ్ సంతోష బిక్కునాయక్ ప్రభుత్వాన్ని కోరారు.

షార్ట్‌సర్క్యూట్ తో దగ్ధమైన పూరి గుడిసె

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు వెన్న రాజు

ఆత్మగౌరవ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

-మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వెన్న రాజు

హుస్నాబాద్, ఏప్రిల్ 10,ప్రభాతవార్త : జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ఈనెల 12న నిర్వహించనున్న మాల,మాల ఉపకులాల ఆత్మగౌరవ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు వెన్న రాజు పిలుపునిచ్చారు.సోమవారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్యతో కలసి సమ్మేళనం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించే సభలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్,ప్రజానౌక గద్దర్‌లు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు.తమ హక్కులు,డిమాండ్ల సాధన కోసం మాల,మాల ఉపకులాల నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రాయపోల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మక్కపల్లి గ్రామానికి చెందిన బిజెపి యువమోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి ప్రవీణ్ తాత కుమ్మరి బాగులు ఇటీవల మృతి చెందాడు. దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు ఆదేశాలమేరకు బిజెపి మండల అధ్యక్షులు మాదాసు వెంకట్‌గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మధు, మండల ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి లింగం, బూత్ అధ్యక్షులు స్వామి, బాలయ్య,నాయకులు మహేందర్‌రెడ్డి, వంశీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

సిఎం సహాయనిధి పేదలకు వరం

-సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీణ్

మర్కుక్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త): ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలాంటిదని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీణ్ అన్నారు. మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ గ్రామానికి చెందిన యాట మహేష్, బి.శ్రీకాంత్, బి.కృష్ణలు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో మంజూరైన చెక్కులను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా యాట మహేష్‌కు రూ.లక్షా 20వేలు, బి.శ్రీకాంత్‌కు రూ.90వేలు, బి.కృష్ణకు రూ.లక్ష చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బి.అశోక్, నల్ల నగేష్‌లు పాల్గొన్నారు.

చౌటపల్లి గ్రామాన్ని హుస్నాబాద్‌లో విలీనం చేయండి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న సర్పంచ్ రమేష్

అక్కన్నపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : మండలంలోని చౌటపల్లి గ్రామాన్ని హుస్నాబాద్ మండలంలో చేర్చాలని సర్పంచ్ గద్దల రమేష్ అన్నారు. సోమవారం అక్కన్నపేట తహశీల్దార్ సంజీవ్‌కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 59 జీవో ద్వార అక్కన్నపేట మండలంలోని కొన్ని గ్రామాలు హుస్నాబాద్‌లో విలీనమయ్యాయని గుర్తు చేశారు.తమ గ్రామం నుండి అక్కన్నపేట మండల కేంద్రానికి కనీసం ట్రాన్స్‌పోర్టు కూడా సరిగ్గా ఉండదని అక్కన్నపేట కంటే తమకు హుస్నాబాద్ సమీపంగా ఉండడంతో పాటు రవాణా సౌకర్యం మెరుగ్గా ఉంటుందన్నారు.గ్రామ ప్రజల కోరిక మేరకు తమను హుస్నాబాద్ మండలంలో విలీనం చేయాలన్నారు.

'కంటివెలుగు'ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-మండల పరిషత్ అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కల్లూరి హరికృష్ణ

శివ్వంపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: కంటివెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీల ఫోరం మెదక్ జిల్లా అధ్యక్షుడు, శివ్వంపేట ఎంపిపి కల్లూరి హరికృష్ణ అన్నారు. సోమవారం ఉసిరికపల్లి గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సర్పంచి బాబురావు, ఎంపీటీసీ సభ్యులు మర్రి సత్తిరెడ్డి, బీసీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు జి.శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి మర్రి నరేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కంటివెలుగు శిబిరానికి హాజరయ్యే ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా మందులు, కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

బిజేపీ, కాంగ్రెస్ నాయకులకు గుణపాఠం చెప్పాలి

ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: బిజేపీ కాంగ్రెస్ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఖేడ్ పట్టణంలోని జూజల్‌పూర్ శివారులో గల హెచ్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళానానికి ముఖ్య అతిథి గా వచ్చేసి ఎమ్మెల్యే మాట్లాడూతు వచ్చే ఎన్నికల్లో బిజేపీ, కాంగ్రెస్ పార్టీలకు భారస నాయకులు కార్యకర్తలు గుణపాఠం చెప్పాలని అన్నా రు. 70 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ నాయకులు నారాయణఖేడ్ ప్రాంతం గురించి ఏనాడు ఆలోచించలేదన్నారు. ప్రజల ఓట్లు దండుకు న్నారే తప్ప అభివృద్ధి మాత్రం ఏమి చేయలేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాడిన నాటి నుంచి నారాయణఖేడ్ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి ప్రజలకు మో సం చేసిన కాంగ్రెస్, బిజేపీ పార్టీలకు తగిన గుణాపాఠం చెప్పాలని అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రతి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, నాయకులు రవీందర్‌నాయక్, ఎంపీపీ తన యుడు రమేష్‌చౌహన్, బిఆర్ఎస్‌పార్టీ నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్య క్షులు అంజాగౌడ్, సత్యపాల్‌రెడ్డి, మాజీ మండల పార్టీ నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

సదాశివపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: ఆత్మకూరులోని ప్రాథమిక పాఠశా లను ఎంఈఓ అంజయ్య సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠ శాలలో ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో తెలుగు, గణితంపై ఆరా తీశారు. తొటిమెట్టు కార్యక్రమం సజావుగా సాగేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ నెల 12వ తారీఖు నుంచి 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు అం తర్గత పరీక్షలు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యను అందుకున్న ప్రతి విద్యార్థి పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని వివరిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమాలిని, సిఆర్‌పి నిరంజన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఝరాసంగంకు వైకుంఠ రథం అందచేత



దాతలను సన్మాస్తున్న దృశ్యం

ఝరాసంగం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: మండలంలోని ఏడాకులపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయులు నీల సంగయ్య జ్ఞాపకార్థం నీట కుటుంబ సభ్యులు మండల కేంద్రమైన ఝరాసంగంకు సోమవారం వైకుంఠ రథాన్ని అందచేశారు. 2లక్షల విలువ చేసే వైకుంఠ రథాన్ని గ్రామస్థులకు అందచేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, కేతకి సంగమేశ్వర ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, ఝరాసంగం సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బి జగదీశ్వర్, మండల కార్యదర్శి నరసింహులుపాటిల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన వారికి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

నేడు సంగారెడ్డి జడ్పీ సమావేశం

సంగారెడ్డి మున్సిపాలిటి ఏప్రిల్ 10,ప్రభాతవార్త:

సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశం ఈనెల 11న, జరుగుతుందని జిల్లా పరిషత్ సిఇఓ ఎల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీజయపాల్‌రెడ్డి అధ్యక్షతన జడ్పీ సమావేశం, మందిరంలో ఉదయం 11గంటలకు ప్రారంభమవుతుందని అన్నారు. సమావేశానికి జిల్లాలోని జడ్పీటిసిలు, ఎంపిపిలు,కో ఆప్షన్ సభ్యులు హజరవుతారని, అన్ని శాఖల అధికారులు తమశాఖకు సంబం దించి పూర్తి సమచారంతో సమావేశానికి హజరుకావాలని కోరారు.

బలగం సినిమా సహాయ నటుడు సహదేవుకు సన్మానం

శంషాబాద్ ఏప్రిల్10,ప్రభాతవార్త :

బలగం సినిమా సహాయ నటుడు శంషాబాద్ ప్రాంతానికి చెందిన ప్రము ఖ నటుడు పోతుగంటి సహదేవ్‌ను ఎస్‌విజీ డెవలపర్స్ గ్రూప్ సోమ వారం ఘనంగా సన్మానించింది.ఎస్‌విజి గ్రూపు ఎండి ఈగ గిరిబాబు ముదిరాజ్,బీఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ,డైరెక్టర్ రాచమల్ల సురేష్ తమ సంస్థ కార్యాలయంలో సహదేవును శాలువా పూలమాలతో సన్మా నించి నగదును అందజేశారు.ఈ సందర్భంగా రాచమల్ల సురేష్ ఈగ గిరిబాబు మాట్లాడుతూ...విశేష ప్రజాదరణ పొందిన బలగం సినిమాలో తమ ప్రాంతానికి చెందిన సహదేవుకు ఎంతో ప్రాధాన్యత కలిగిన పాత్ర లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.దాదాపు 20 సంవత్సరాలుగా ఆర్టిస్టుగా పనిచేస్తున్న సహదేవుకు బలగం సినిమాతో మంచి గుర్తింపు లభించిందని ఆయన మరిన్ని సినిమాల్లో పాత్రలకు జీవం పోయాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఆయన ద్వారా శంషాబాద్ ప్రాంతానికి మరింత మంచిపేరు రావాలని కోరుకుంటున్నానని తెలిపారు.సినీ నటుడు సహదేవ్ మాట్లాడుతూ..ప్రముఖ నిర్మాత దిల్‌రాజ్ తమ ప్రతిభను గుర్తించి మంచి అవకాశం కల్పించాలని దానిని సద్వినియోగం చేసుకోవడం వల్ల ప్రజలలో తగిన గుర్తింపు లభిస్తున్నదని పేర్కొన్నారు.రెండు దశాబ్దాలుగా సినిమా ఫిల్డ్‌లో ఉన్న తనకు దిల్‌రాజ్ కొత్త జీవితాన్ని ప్రసాదించాలని తెలిపారు. మంచి చిత్రాలను ప్రజలు ఆదరిస్తారని బలగం విజయం ఆ సినిమాకు గ్రామ గ్రామన లభిస్తున్న ఆదరణ నిదర్శనమని పేర్కొన్నారు.

పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహించవద్దు

కడ్తాల్,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

పట్టణంలో సోమవారం గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి శ్రీశైలం జాతీయ రహదారిపై ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమం నిర్వహిం చారు. స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి ఈ సందర్భంగా ఆయన రోడ్లపై ఉన్న దుకాణాల సముదాయాలను, చిరు వ్యాపారులు రోడ్లపై చెత్త వేయరాదని సూచించారు. అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలియజేశారు. బహిరంగ ప్రదేశాల్లో నిబంధనలకు విరుద్ధంగా చెత్త వేసినచో పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం జరిమాన విధించనున్నట్లు తెలిపారు.

బాదములతో ఆరోగ్యం భద్రం

ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సమస్యలపట్ల అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్యవం తమైన జీవితాన్ని ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7వ తేదీన అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటారు. ఈ సంవ త్సరం ఈ దినోత్సవం నేపథ్యంగా అంద రికీ ఆరోగ్యంను తీసుకున్నారు. తద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రజా ఆరోగ్యం మెరుగుప రిచేందుకు దృష్టి సారించింది. ఆరోగ్యవంతమైన ప్రపంచాన్ని మనం లక్ష్యంగా చేసుకున్న వేళ ఆరోగ్యవంతమైన ఆహారం ప్రాధాన్యతను గుర్తించాల్సిన ఉంది. ఇది దీర్ఘకాలిక, అంటువ్యాధులను నివారించడం నిర్వహించడంలో కీలకపాత్ర పోషిస్తుంది.

ఘనంగా బీరప్ప జాతర మహోత్సవాలు

-బీరప్ప కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సదాశివపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: మండలంలోని వెల్టూర్ గ్రామంలో గత 4 రోజు లుగా కొనసాగుతున్న బీరప్ప స్వామి జాతర ఉత్సవాల్లో సంగారెడ్డి శాసన సభ్యులు తర్పూ జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్స వాల్లో భాగంగా 4వ రోజైన సోమవారం స్వామి వారికి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. మండల కురుమ సంఘం అధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో సాగు తున్న జాతర ఉత్సవాల్లో సోమవారం సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు పుష్పనగేష్ యాదవ్‌లు పాల్గొని ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఉత్సవాలకు హాజరైన అతి థులకు కురుమ సంఘం నాయకులు గొంగడి కప్పి ఘ నంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం నాయకులు డాక్టర్ శ్రీహరి, కొల్కూర్ ప్రవీణ్‌కుమార్, మండల కురుమ సంఘం నాయకులు పెద్దగొల్ల ఆంజనేయులు, ఆత్మకూర్ సత్యనారాయణ యాదవ్, చింత సాయినాథ్, బిఆర్ఎస్ యువ నాయ కులు చింత సాయినాథ్, గ్రామ సర్పంచ్ పబ్బాతి లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, నాయకులు రాజు, దశరథ్, ఈశ్వర్, పాండు, రాజేశ్వర్, నవీన్, యాదయ్య, సురేష్, హనుమయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగ్గారెడ్డికి గొంగడి కప్పిన కురుమ సంఘం నాయకులు

కార్పోరేటర్ పుష్పనగేశ్ యాదవ్‌కు గొంగడితో సన్మానిస్తున్న దృశ్యం

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న సర్పంచ్ మహిపాల్

పేదల ఆరోగ్యానికి రక్ష సీఎంఆర్ఎఫ్ : సర్పంచ్

న్యాల్‌కల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: పేదల ఆరోగ్యానికి రక్షణగా సిఎంఆర్ఎఫ్ చెక్కులు ఉపయోగపడుతున్నాయని కల్బేమల్ గ్రామ సర్పంచ్ మహిపాల్ పేర్కొన్నారు. సోమవారం గ్రా మానికి చెందిన నడిమిదొడ్డి ప్రకాశ్ అనారోగ్యానికి గురికావడంతో కార్పోరేట్ ఆస్పత్రిలో మెరుగైన చికిత్స అందుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథ కంలో 11వేల రూపాయలు మంజూరయ్యాయి. మంజూరైన చెక్కును ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆదేశాల మేరకు సర్పంచ్ బాధిత కుటుంబానికి చెక్కును అందచేశారు. బిఆర్ఎస్ నాయకులు శంకర్, మారుతిపాటిల్, సత్తార్ మియాలు ఉన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికి తలమానికం

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఘనంగా ఆత్మీయ సమ్మేళనాలు

హత్నూర ఏప్రిల్ 10,ప్రభాతవార్త:

రాష్ట్రప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికి తలమానిక మని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం దౌల్తాబాద్ సమీపంలోని ప్రైవేటు ఫంక్షన్‌హాల్ నిర్వ హించిన హత్నూర మండల బిఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహిం చిన బహిరంగ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌ప ర్సన్ మంజుశ్రీజయపాల్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మద న్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మదన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ పథకాలు రాష్ట్రంలోని ప్రతిగడపకు చేరాయని అన్నారు. అలుపె రగని ఉద్యమనాయకుడు రాష్ట్రముఖ్యమంత్రి నాయ కత్వంపట్ల రాష్ట్రప్రజలకు పూర్తి విశ్వాసం ఉందనడా నికి రాష్ట్రంలో చేపడుతున్న ఆత్మీయ సమ్మేళనాలే నిదర్శనమని గర్తుచేశారు. జడ్పీచైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు అనంత రమే రాష్ట్రం అబివృద్ధి వైపు పరుగులు తీస్తోందని అన్నారు. గతంలో ఏప్రభుత్వం హయంలో జరగని అబివృద్ధి బిఆర్ఎస్ రాష్ట్రప్రభుత్వం హయంలో జరిగిం దని అన్నారు. సమావేశంలో రాష్ట్ర లేబర్ వెల్ఫర్ బోర్డు చైర్మెన్ వి.దేవేందర్‌రెడ్డి, ఎంపిపి వావిలాల నర్సింలు, జడ్పీటిసి అంజనేయులు, సొసైటి చైర్మేన్లు దుర్గారెడ్డి, దామోదర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

శ్రీనివాస్‌రెడ్డి,ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు టి. రాజెందర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు శ్రీనివా స్‌గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మెదక్‌జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మేన్ చంద్రాగౌడ్,నాయకులు మన్‌సూర్,మండల యువత నాయకులు కిషోర్,సోహెల్,మండల ప్రధానకార్యాదర్శి వెంకటేశంగుప్తా, టిఆర్ఎస్‌నాయకులు రాంరెడ్డి, నా యకులు విటల్‌రెడ్డి, అంబటి సుధాకర్, వి.మల్లేశం, కోఆప్షన్ సభ్యులు ఎం.డి.రవుఫ్,నాయకులు కొన్యాల సతీష్,బి.యాదగిరి. ఎం.డి. అజీజ్, అజ్మత్‌అలీ, ఆకు ల కిష్టయ్య, ఖదీర్,చెన్న నర్సింలు, ఆసీఫ్,శ్రీశైలం, ప్రభాకర్, ఆగమయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ఆత్మీయ సమ్మేళనాలు

ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

ఝరాసంగం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: సమస్యల పరిష్కారానికే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మాణిక్‌రావు పేర్కొన్నారు. సోమవారం ఝరాసంగంలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మే ళన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశానికి ము ఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కార్యకర్తలు, నాయ కులను ఉద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ప్రజలకు, సమాజానికి చేసేన సేవలు శూన్యమన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాడ్డాక రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో దూసుకుపోతోందన్నారు. గతంలో పార్టీ వారికే సంక్షేమ పథకాలు అందేవని, బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు. డిసిఎం ఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాజయ్యస్వామి, మండల సర్పంచ్‌లు ఫోరం అధ్య క్షులు బొగ్గుల జగదీశ్వర్, మండల కార్యదర్శి మూడవ నర్సింహులుపాటిల్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

కౌన్సిలర్ ఇంద్రమోహన్‌గౌడ్

కంటి వెలుగును ప్రారంభిస్తున్న కౌన్సిలర్ ఇంద్రమోహన్‌గౌడ్

సదాశివపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో బసవ సేవాసదన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం కౌన్సిలర్ ఇంద్రమోహన్‌గౌడ్ ప్రారం భించారు. కౌన్సిలర్ ఇంద్రమోహన్‌గౌడ్ మాట్లాడుతూ వార్డులో సోమ వారం ప్రారంభమైన శిబిరం ఈ నెల 18వ తారీఖు వరకు కొనసా గుతుందని తెలిపారు. కంది అర్జున్‌గౌడ్, డాక్టర్ దివ్య, నేత్ర వైద్యా ధికారి మహేంద్ర చారి, వైద్య బృందం తులసి, కవిత, డిఈఓ ఎస్ సురుఖ, అంగన్‌వాడి బాధ్యులు సంగీత, ఆర్పీ వాణి పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో..

కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

జహీరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: పేద ప్రజలు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని ఆనెగుంట గ్రామ ఉప సర్పంచ్, నియోజకవర్గ ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు తట్టు నారాయణ అన్నారు. సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని తట్టు నారాయణ ప్రారంభించి ప్రసంగించారు. గ్రామ సర్పం చ్ ప్రతినిధి అంబులాల్ రాథోడ్, పంచాయితీ కార్యదర్శి భీమ్‌రావు, బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు గొల్ల జగన్నాథం, మండల కో-ఆప్షన్ సభ్యులు మోయినోద్దిన్, వార్డు సభ్యులు వెంకటి, లక్ష్మయ్య, లక్ష్మణ్, మొగులప్ప, పద్మమ్మ, గ్రామస్థులు మల్లేశం, నింగన్న, కె లక్ష్మయ్య, నారాయణ పాల్గొన్నారు.

సిపిఆర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం : ఎమ్మెల్యే

సిపిఆర్‌పై అవగాహనలో పాల్గొన్న ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి తదితరులు

నర్సాపూర్, ఏప్రిల్ 10.ప్రభాతవార్త:

సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్గి ఉండాలని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ మున్సిపాలిటీ అధ్వర్యంలో నర్సాపూర్ పట్టణం లోని షాదీఖానాలో మున్సిఫల్ సిబ్బందికి సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో మనిషికి గుండెపోటు వచ్చినపుడు తీసుకోవల్సి జాగ్రత్తలు మరియు ఊపిరి అగిపోయినట్లైతే గుండెకు ఊపిరిని ఏవిదంగా ఇవ్వాలన్న తదితర ఆంశాలను ప్రత్యక్షంగా చేసి చూయించారు గుండెనొప్పి వచ్చినప్పుడు గుండెకు కృత్రిమంగా ఊపిరినిచ్చి మళ్లి కొట్టుకునే విదంగా చేయడమే సిపిఆర్ అని వైద్యులు వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మద న్‌రెడ్డి మాట్లాడుతూ గుండె నొప్పివచ్చి ఊపిరి అందించేందుకు తీసుకోవల్సిన జా గ్రలు వైద్యులు వివరించారన్నారు. ఒక ప్రాణాన్ని రక్షించిన మంటే దానికంటే పు ణ్యం ఏముంగుందన్నారు. త్రపి ఒక్కరువైద్యులు చెప్పిన సిపిఆర్ చేసే విషయాలను గుర్తుంచుకొని చేయాలన్నారు.ఈ ఆవగాహన కార్యక్రమంలో తెలిపిన విసయాలను పాటించి సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సూచించారు.వైద్యులు ఈ విషయం పై క్లుప్తంగా వివరించాడం జరిగింది. ఈకార్యక్రమంలో నర్సాపూర్ ఎంపిపి వెంకటనర్సింగరావు,మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్,మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, మున్సిఫల్ కౌన్సిలర్‌లు, జడ్పిటిసీ బాబ్యానాయక్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హభీభ్‌ఖాన్, నాయకులు పంబళ్ళ బిక్షపతి,కుమ్మరి నాగేశ్ , ఆంజనేయులుగౌడ్, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.,

దేశానికే ఆదర్శం కంటి వెలుగు పథకం

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్, పిప్రిల్ 10, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అందత్వ నివారణకోసం చేపట్టిన కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నర్సాపూర్ మండలం లోని చిప్పల్‌తుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి ఆయన హజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కంటివెలుగు కార్యక్రమంలో బాగంగా కంటి వైధ్యం కేంద్రం ను సందర్శించి కంటి వైధ్యులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు కంటి పరీక్షలు ఎన్నిచేయడం జరిగిందని కంటి అద్దాలు ఎంతమందికి ఇచ్చారని పలు విషయాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా పలువురికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా కంటి అద్దాలను మందులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విదంగా సిఎం కెసిఆర్ అందత్వం లేకుండా చేయాలన్నదే ఆయన ఉద్దేశ్యమన్నారు. ఈమేరకు రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం పూర్తిగా విజయవంతం అయ్యిందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఇలాంటి ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. ఈ మేరకు ప్రజలు ఏ పథకాన్నైన సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సూచించారు.

చిప్పల్‌తుర్తి గ్రామ పంచాయతీ పాలక వర్గంకు ఎమ్మెల్యే సన్మానం

మండల పరిధిలోని చిప్పల్‌తుర్తి గ్రామ పంచాయతీకి రాష్ట్ర స్థాయి అవార్డు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని అబినందించా రు. అ సందర్భంగా గ్రామ సర్పంచ్ పులిమామిడి శ్యామల లక్ష్మణ్‌గౌడ్ ను ప్రత్యేకం గా ఆయన శాలూవాలతో ఘనంగా సన్మానించారు. అంతేగాక ఉపసర్పంచ్ అశ్విని తో పాటు వార్డు సభ్యులను పాలక వర్గాన్ని శాలూవాలతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

బాధితులకు కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సర్పంచ్ శ్యామల లక్ష్మణ్‌గౌడ్ తదితరులు

సన్మానించడం జరిగింది.గ్రామాబివృద్ధి కోసం సర్పంచ్ శ్యామల లక్ష్మణ్‌గౌడ్ ఎంతో కృషి చేసి రాష్ట్ర స్థాయి అవార్డు పొందడం అబినందనీయమని అన్నారు. ఈమేరకు గ్రామ పంచాయతీ పాలక వర్గం కూడ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని శాలూవాతో సన్మానిం చడం జరిగింది. ఈకార్యక్రమంలో నర్సాపూర్ ఎంపిపి వెంకటనర్సింగరావు, జడ్పిటిసీ బాబ్యానాయక్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హభీభ్‌ఖాన్,గ్రామ సర్పంచ్ శ్యామల లక్ష్మణ్‌గౌడ్, ,ఉప సర్పంచన అశ్విని, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

బీరప్ప జాతరలో రాజు ప్రత్యేక పూజలు

బీరప్ప జాతరలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు రాజు

సదాశివపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: నాగులపల్లిలో కొనసాగుతున్న శ్రీ బీరప్ప కామరాతి స్వామి జాతర మహోత్సవాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు సోమవారం పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జాతర ఉత్సవాలకు హాజరైన రాజును జాతర నిర్వాహకులు మేళ తాళాలతో ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. జాతర ఉత్సవాలను పురస్కరించుకుని రాజు 21వేల రూపాయలను విరాళంగా అందచేశారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సంగారెడ్డి మండల నాయకులు యాదగిరి, పిట్టల రమేష్, శ్రీనివాస్, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మనూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: మండల కేంద్రమైన మనూర్‌లో యంజియన్‌ఆర్ఈజిఎస్ పథకంలో 45లక్షల రూపాయలతో కొన సాగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే భూ పాల్‌రెడ్డి పరిశీలించారు. మనూర్‌లోని మండల పరిషత్ కార్యాలయం నుంచి దుఒవూర్ పిడబ్లూడి రోడ్డు వరకు నిర్మిస్తున్న సిసి రోడ్డు పనుల ను పరిశీలించి బాధితులకు పలు సూచనలు చేశారు. నాణ్యతగా రోడ్డు ను నిర్మించాలని గుత్తేదారుకు సూచించారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావుపాటిల్, నాయకులు విఠల్ పాల్గొన్నారు.

యుజిఈటీకోసం కొమెడ్ కెయిని గేజ్ ప్రవేశపరీక్ష

కొమెడ్ కెయుజీఈటీ యునిగేజ్ ప్రవేశపరీక్షలు మే28న జరుగనున్నా యి. దాదాపు 150 ఇంజినీరింగ్ కళాశాలలు 50కుపైగా సుప్రస్థి ప్రైవే ట్ డీమ్డ్ యూనివర్శిటీలలో ప్రవే శాలకోసం ఉమ్మడి పరీక్షగా దీనిని నిర్వహించనున్నారు. ఈ అప్లికేషన్ ప్రక్రియ ఆన్‌లైన్‌లో తెరిచారు. ఏప్రిల్ 24వ తేదీవరకు దీని కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పరీక్ష లను ఆన్‌లైన్‌లో దేశవ్యాప్తంగా 150నగరాలలో 400కుపైగా టెస్ట్ కే ం ద్రాలలో నిర్వహిస్తున్నారు.

చల్లగ చూడు.. బేతాళ స్వామి

అల్లాదుర్గం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: అల్లాదుర్గంలో సోమవారం బేతాళునికి స్థానిక ప్రజలు ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి భక్తిశ్రద్ధల తో బోనాలు తయారు చేసి అందరూ ఊరేగింపుగా బేతాళస్వామికి మహిళలు బోనా లు సమర్పించారు. ఈ బోనాలను అల్లాదుర్గం పట్టణంలోని ప్రధాన రోడ్డుగుండా బోనాలను ఊరేగిస్తూ బేతాళస్వామి గోందాగోవిందా అంటూ నామస్మరణతో ఆ ప్రాంతమంతా భక్తులతో మారు మ్రోగింది. ఊరేగింపుగా తీసుకువచ్చిన బోనాలను అల్లాదుర్గంగ్రామ శివారులో బేతాళ స్వామి ఆలయం వరకు చేరుకుని ఆలయం చూట